అతడు : ఓ ఓ ఓ చిగురాకులలో చిలకమ్మా - చిన్న మాట వినరావమ్మా

ఆమె : ఓ ఓ ఓ మరుమల్లెలో మావయ్యా - మంచి మాట సెలవీవయ్యా

అతడు : పున్నమి వెన్నెల గిలిగింతలకు - పూచిన మల్లెల మురిపాలు నీ చిరునవ్వుకు సరికావమ్మా..

ఓ ఓ ఓ చిగురాకులలో చిలకమ్మా

ఆమె: ఎవరన్నారో ఈమాట వింటున్నాను నీ నోట తెలిపి పలికిన విలువేన ఆ ఆ ఆ ఆ ...

ఓ ఓ ఓ ఓ మరుమల్లెలో మావయ్యా

అతడు : వలచే కోమలి వయ్యారాలకు తలపే మనసుల తియ్యదనాలకు కలవా విలువలు సెలవియ్యా ...

ఓ ఓ ఓ చిగురాకులలో చిలకమ్మా

ఆమె: పై మెరుగులకే భ్రమపడకయ్యా మనసే మాయని సొగసయ్యా గుణమే తరగని ధనమయ్యా ..

ఆ ఆ ఆ ఆ ... ఓ ఓ ఓ ఓ మరుమల్లెలో మావయ్యా మంచి మాట సెలవీవయ్యా

అతడు: ఓ ఓ ఓ చిగురాకులలో చిలకమ్మా - చిన్న మాట వినరావమ్మా

www.telugulyrics.org



Contributed By: Prabhudas Musalikuppa